SREE CHAITANYA
EDUCATIONAL INSTITUTIONS

# SREE CHAITANYA COLLEGE OF ENGINEERING

Lmd Colony Karimnagar

### CAREER DEVELOPMENT CENTER DEPARTMENT

## PRESS COVERAGE ON UNIVERSAL EDUCATION DEMO

Date:12-08-2014



ప్రాంగణ ఎంపికలపై అవగాహన కల్పిస్తున్న కంపెనీ ప్రతినిధి



పాల్గొన్న విద్యార్థులు

## మెరుగైన నైపుణ్యంతోనే భవిత

**ఎల్.ఎం.డి., న్యూస్‌టుడే:** మెరుగైన నైపుణ్యంతోనే విద్యార్థులకు బహుళ జాతి కంపెనీల్లో ఉద్యోగాలు సులభంగా పొందేందుకు అవకాశం ఉంటుందని బెంగుళూర్‌లోని ఓ ప్రముఖ కంపెనీ ప్రతినిధులు నందినీ నాయర్, అభిషేక్ ఘోష్ వెల్లడించారు. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని శ్రీ చైతన్య యంత్ర కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న యంత్ర విద్యార్థులతో పాటు ఎంసీఏ విద్యార్థులకు నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్స్‌పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ముందుగా కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు. కళాశాల కార్యదర్శి కరస్పాండెంట్ ముద్దసాని రమేష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తులో ఉత్తమ విద్యతో పాటు ఉత్తమ ఉపాధిని కూడా అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానాచార్యుడు ఆర్‌వీఆర్‌కే చలం, కెరీర్ డెవలప్‌మెంట్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, సమన్వయకర్తలు సుధాకర్, రమేష్, మృత్యుంజయం, జియావొద్దీన్, భూమాచారి, ఫణీంద్ర, రవి చైతన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

EENADU 12-08-2014

## 'శ్రీచైతన్య'లో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌పై శిక్షణ

తిమ్మాపూర్ : క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఉద్యోగాలు పొందేందుకు కెరియర్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో మండలంలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం కళాశాల విద్యార్థులకు శిక్షణ ఇప్పించింది. బెంగళూర్‌కు చెందిన కంపెనీ ప్రతినిధులు సోమవారం కళాశాలలో శిక్షణ ఇచ్చారు. డ్రైవ్‌లో వివిధ కంపెనీలు నిర్వహించే రాత పరీక్ష, హెచ్‌ఆర్ రౌండ్, ఇంటర్వ్యూలపై కంపెనీ ప్రతినిధులు నందిని నేయర్, అభిషేక్ ఘోష్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ ముద్దసాని రమేశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఆర్‌వీఆర్‌కే చలం, కెరియర్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు, కళాశాల కో ఆర్డినేటర్ సుధాకర్, డిపార్ట్‌మెంట్ కో ఆర్డినేటర్లు, 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

SAKSHI 12-08-2014

## శ్రీ చైతన్యలో క్యాంపస్ సెలక్షన్స్‌పై శిక్షణ



మాట్లాడుతున్న కంపెనీ ప్రతినిధులు



హాజరైన విద్యార్థులు

**తిమ్మాపూర్, ఆగస్టు 11 (టీ మీడియా):** మండలంలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో కెరియర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం బెంగుళూర్‌కు చెందిన ప్రముఖ కంపెనీ ప్రతినిధులచే ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు నందిని నేయర్, అభిషేక్‌ఘోశ్ మాట్లాడుతూ బీటెక్, ఎంసీఏ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయన్నారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా రాతపరీక్ష, ఇంటర్వ్యూ, హెచ్‌ఆర్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ప్రిన్సిపాల్ చలం తెలిపారు. ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కేరియర్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జి వెంకటేశ్వ ర్లు సూచించారు. సమన్వయకర్త సుధాకర్, సమన్వయకర్తలు రమేశ్, మత్యుంజయం, జాయాయుద్దీన్ పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA 12-08-20214